అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

రూ.8,500 విలువైన వస్తువులు, రూ.18వేల నగదు స్వాధీనం

మహబూబాబాద్ రూరల్, మార్చి 1: అంతర్రాష్ట్ర దొంగను మానుకోట టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. టౌన్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కురవి రోడ్‌లో సీసీఐ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మహ్మద్‌పురానికి చెందిన ఇస్లావత్ సురేష్ హోండా యాక్టీవా ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. అనుమానంతో తనిఖీ చేయగా కొన్ని సామాన్లు, డబ్బులు ఉన్నట్లు గుర్తించి విచారించారు. తాగుడుకు బానిసై తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. గతంలో మానుకోట, మరిపెడ, తిరుమలాయపాలెంలోని పలు దుకాణాల్లో చోరీలు చేసినట్లు చెప్పాడు. గత నెల 20న నెహ్రూసెంటర్‌లో శ్రీ బాలాజీ కిరాణం షాప్‌లో డ్రై ఫ్రూట్ బాదం, పిస్తా చోరీ చేసి అమ్ముకున్నట్లు పేర్కొన్నాడు. మిగతా కిరాణా వస్తువులు అమ్ముకునేందుకు వస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. నిందితుడి నుంచి రూ.8,500 విలువైన సామాన్లు, నగదు రూ.18వేలు, హోండా వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకున్న సీసీఎస్ పోలీలను టౌన్ ఎస్సైలను డీఎస్పీ తిరుపతిరావు అభినందించారు.

రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

ప్రమాదాలకు కారణమవుతున్న గుంత

దంతాలపల్లి, మార్చి 1: మండలంలోని వేములపల్లి స్టేజీ వద్ద రోడ్డుపై గుంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఈ గుంతలో పడి తరచూ గాయాలపాలవుతున్నారు. శుక్రవారం రాత్రి మహబూబాబాద్‌కు చెందిన అన్నదమ్ములు సుధాకర్, ప్రభాకర్ బైక్‌పై తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యంలో హాజరై తిరిగి వెళ్తున్నారు. వేములపల్లి స్టేజీ వద్ద గుంతలో పడి తీవ్రగాయాలయ్యాయి. 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతున్నారు.

సైబర్ మోసం.. రూ.40వేలు మాయం

డోర్నకల్, మార్చి 1: సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు డోర్నకల్ మున్సిపాలిటీకి చెందిన ఓ యువకుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాలు ప్రకారం.. డోర్నకల్ మున్సిపాలిటీ శాంతినగర్‌కు చెందిన పానీ వెంకటసాయికి క్రెడిట్ కార్డు ఉంది. అతడు క్రెడిట్ కార్డు ద్వారా రూ.23వేల వరకు వాడుకున్నాడు. ఆతర్వాత కొద్ది రోజులకు ఓ సైబర్ నేరగాడు ఫోన్ చేసి క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించాలని, బ్యాంక్ అకౌంట్ నంబర్ పంపాడు. దీంతో నమ్మిన వెంకటసాయి ఐదు సార్లు మొత్తం రూ.40వేలు ఆ అకౌంట్‌కు పంపాడు. మళ్లీ ఫోన్ చేసి అమౌంట్ ఇంకా పంపాలని సైబర్ నేరగాడు కోరగా, మోసపోయానని గ్రహించి టోల్ ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సైబర్ నేరగాడి అకౌంట్‌లో రూ.15,391 హోల్డ్‌లో పెట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మాలోత్ వీరు (ఫైల్)

నర్సింహులపేట, మార్చి 1: ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధి కొత్తతండాలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై మాలోత్ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన మాలోత్ వీరు(50) మద్యానికి బానిసై వ్యవసాయ పనులకు వెళ్లడంలేదు. దీంతో కుటుంబ సభ్యులు మందలించగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో ఉరేసుకున్నాడు. వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. చికిత్స కోసం తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య కాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం కోసం జిల్లా ఏరియా దవాఖానాకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME
I, BAIRI MADHAVI W/o BAIRI MURALIKRISHNA R/o. H.No. 11-23-283, L.B. Nagar, Warangal Mandal, Warangal District, Telangana. My name Changed from RAVULA JAYASREE to BAIRI MADHAVI W/o BAIRI MURALIKRISHNA for all purposes.

DUPLEX HOUSE FOR SALE
★G+2 New Constructed Duplex House For Sale at Prime Location. Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. Cont: 8985694099.
NTW-6562

BUSINESS OFFER
★@ SUBEDARI... A well known local brand running successfully since 12+ years with excellent Goodwill (Brand & Product wise).. Launched with an intension of spreading chain of stores in tier 2 cities. Handpicked & In-house products of Men, Women, Kids & Home furnishing with an idea of concept retailing. Now looking for Dynamic, Enthusiast and Sound Entrepreneurs to Take Over & Develop to next level. Interested Parties OR Individuals ready to invest 55 to 65 lakhs approx. may Contact: 6300220044.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
jobs Apply Now!
★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఈనెల 5 నుంచి పరీక్షలు
- జిల్లాలో మొత్తం 9,317 మంది విద్యార్థులు.. 20 కేంద్రాలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ నెల 5వ తేదీన ఇంటర్ ప్రథమ సంవత్సరం, 6వ తేదీన ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని పలు శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షల ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 18 మండలాల్లో మొత్తం 9,317 మంది విద్యార్థులకు ప్రథమ సంవత్సరంలో జనరల్ 3,196, ఒకేషనల్ 1,199 మొత్తం 4,395 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 3,716 మంది, ఒకేషనల్ 1,200 మొత్తం కలిపి 4,922 మంది పరీక్షలకు హాజరు కానున్నారు.

జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలు

జిల్లాలోని 18 మండలాల్లో అన్ని మండల కేంద్రాల్లో పరీక్ష సెంటర్లు ఉండేలా మొత్తం 20 సెంటర్లను అధికారులు సిద్ధం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పరీక్షహాల్‌లో డ్యుయల్ డెస్కులు ఉండేలా ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు గాలి, వెలుతురు వచ్చేలా, వెంటిలేషన్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించనున్నారు. జిల్లాలోని 285 మంది ఇన్విజిలేటర్లు, ఒక ఫ్లయ్యింగ్ స్క్వాడ్ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీంలు, 20 చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను సిద్ధం చేశారు. రవాణా సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేశారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. శనివారం పట్టణంలోని కళాశాల ఆవరణలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అరగంట ముందే సెంటర్‌కు చేరుకోవాలన్నారు. పరీక్షల సమయంలో తేలికపాటి ఆహారం తినాలని, ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదివాక జవాబులు రాయాలని సూచించారు. అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వం సిద్ధం చేశాం

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశాం. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఉంటుంది. ముందస్తుగా పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసి వేస్తాం. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఇంటర్ పరీక్షలకు ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 9240205555 ఏర్పాటు చేశాం. సమస్యలను మా దృష్టికితీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాం. *– మదార్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి*

భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి కురవి పెద్దచెరువులో తెప్పోత్సవం కనులపండువగా జరిగింది. అశేష భక్తజనం హాజరై తిలకించి తరించారు. – కురవి, మార్చి 1

టిమ్స్ పనిచేయక కండక్టర్ తిప్పలు

తొర్రూర్, మార్చి 1: బస్సులో టికెట్ ఇచ్చే మిషన్ (టిమ్స్) సరిగా పనిచేయక కండక్టర్ తిప్పలు పడ్డాడు. తొర్రూర్ డిపోకు చెందిన టీఎస్ 26 టీ7677 నంబర్ గల బస్సు తొర్రూర్ నుంచి జగద్గిరిగుట్ట వయా కొడకండ్ల–జనగామ మార్గంలో ఉదయం 5 గంటలకు బయల్దేరింది. 42 మంది ప్రయాణికులకు కండక్టర్ దురుసోజు నాగేశ్వర్‌రావు టికెట్లు జారీచేశారు. టికెట్ ఇచ్చే మిషన్ (టిమ్స్) సరిగా పనిచేయకపోవడంతో మిగతా 14మంది ప్రయాణికులకు పెన్నుతో రాసి ఇవ్వాల్సి వచ్చింది. దీనిపై కలెక్టర్‌ను ప్రయాణికులు నిలదీయగా జనగామ వద్ద బస్ ఆపేసి ప్రయాణికులను ఇతర బస్సుల్లో ఎక్కించారు. చిన్న పిల్లలతో ఉన్న మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించాలి

మరిపెడ, మార్చి 1: యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించి సమస్య పరిష్కరించాలని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ మరిపెడ డివిజన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో అధికారులను కోరారు. మరిపెడ డివిజన్‌లో ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించాలని కోరారు.

'ఉపాధి హామీ'లో పని దినాలు పెంచాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : జాతీయ ఉపాధి హామీ పని దినాలు పెంచాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలోని మసీదుల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ, పోలీస్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, సివిల్‌సప్లై అధికారులు సమన్వయంతో రంజాన్ పండుగను విజయవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

శివరాజ్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, మార్చి 1: పట్టణానికి చెందిన ఓ యువకుడు అదృశ్యమైనట్లు శనివారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. టౌన్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బెస్తబజార్‌కు చెందిన పావురాల దర్గయ్య కుమారుడు శివరాజ్ శనివారం తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద ఆరా తీసిన ఆచూకీ తెలియలేదు. బ్లూ షర్ట్, గ్రీన్ కార్గో ధరించి ఉన్నాడని, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కెనాల్‌లో చనిపోయిన కోళ్లు

కేసముద్రం, ఫిబ్రవరి 1: మండలంలోని డీబీఎం–48 కాల్వలో మృతిచెందిన కోళ్లు శనివారం కొట్టుకువచ్చాయి. నీటిలో వచ్చిన కోళ్లను వీడియో తీసిన స్థానికులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. మృతిచెందిన కోళ్లను పూడ్చి పెట్టాల్సి ఉండగా కాల్వలో వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

క్షుద్ర పూజల కలకలం

డోర్నకల్, మార్చి 1: మండలంలోని చిల్కోడు గ్రామ శివారులో క్షుద్ర పూజల కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఎండు మిరపకాయలు, బొగ్గులు, బియ్యం, నిమ్మకాయలు, పసుపు, కుంకుమలతో విస్తరాకులో శుక్రవారం రాత్రి పూజలు చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. శనివారం ఉదయం చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగాలు

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వీరయ్య

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : ఎస్సీ వర్గీకరణ కోసం అనేక మంది ప్రాణాలు త్యాగం చేశారని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల వీరయ్య తెలిపారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మాదిగ అమరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది దళితులు చేసిన పోరాటాలతోనే వర్గీకరణ ఫలాలు అందబోతున్నాయని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు కిరణ్, అధికార ప్రతినిధి సాయి, ప్రధాన కార్యదర్శి మహేందర్, ఎమ్మెస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండీ రజియా, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా, మణి, సావిత్రి, సోమయ్య, సతీష్ పాల్గొన్నారు.

లీజ్‌కు ఇస్తే పట్టా చేసుకున్నారు!

పెట్రోల్ బంక్ ముందు బాధిత కుటుంబం ధర్నా


పెట్రోల్ బంక్ వద్ద ధర్నా చేస్తున్న బాధిత కుటుంబం

నర్సింహులపేట, మార్చి 1: మండలంలోని పెద్దనాగారం రెవెన్యూ పరిధి గోపతండా సమీపంలో జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం లీజ్‌కు ఇచ్చిన భూమిని పట్టా చేసుకున్నారని శనివారం యజమాని అజ్మీరా జగన్ కుటుంబ సభ్యులతో ధర్నా చేశారు. బాధిత రైతు జగన్ మాట్లాడుతూ సర్వే నంబర్ 401/A3లో 19ఎళ్ల 11 నెలలకు 2019 జనవరిలో పెట్రోల్ బంక్ కోసం ఏడాదికి రూ.25వేలకు లీజ్‌కు ఇచ్చినట్లు తెలిపారు. కానీ ప్రజాపాలన గ్రామసభలో లీజ్‌కు తీసుకున్న వ్యక్తి పేర పట్టా అయినట్లు వచ్చిందని ఆరోపించాడు. లీజ్‌కు ఇచ్చిన భూమిని తప్పుడు పత్రాలతో పట్టా చేసుకున్నారని తెలిపాడు. తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా ఎలా వచ్చిందో తమకు తెలియదంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటున్నానని, భూమి పట్టా చేసుకున్న వ్యక్తి, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు. తహసీల్దార్ నాగరాజు వివరణ కోసం ప్రయత్నించగా స్పందించలేదు.

పాఠశాలకు అందజేసిన కుర్చీలు, టేబుళ్లు

పాఠశాలకు ఫర్నీచర్ బహూకరణ

కురవి(సీరోలు), మార్చి 1: సీరోలు మండలం చింతపల్లి ఉన్నత పాఠశాలకు మరిపెడ మండలం ఎడ్లకుంటకు చెందిన నూకల రామచంద్రారెడ్డి మినరల్స్ యజమాని నూకల విజేందర్‌రెడ్డి ఫర్నీచర్ బహూకరించారు. రూ.30వేల విలువైన 5లాంగ్ ఆఫీస్ టేబుల్స్, 6ఎస్ టైప్ చైర్స్ అందజేశారు. చింతపల్లి గ్రామపంచాయతీకి రూ.10వేల విలువైన కుర్చీలు అందించారు. ఆయనకు పాఠశాల హెచ్ఎం బి.శంకర్‌నాయక్, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ రమణమ్మ, మేకల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, మాజీ సర్పంచ్ రంగన్న గౌడ్, మహేశ్‌గౌడ్, మధు, సాయి, కృష్ణ, యాకూబ్ పాల్గొన్నారు.

అక్రమ దత్తత నేరం

చెల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యుడు పరికిపండ్ల అశోక్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ పరికిపండ్ల అశోక్

తొర్రూరు, మార్చి 1: అక్రమ దత్తత నేరమని చెల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరులో అక్రమ దత్తతపై అవగాహన కల్పించే కరపత్రాలను తెలంగాణ ఉద్యమకారుడు ప్రవీణ్‌రాజ్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చినా, తీసుకున్నా మూడేళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారని తెలిపారు. పిల్లలను లాభం కోసం అమ్మడం, కొనడం చేస్తే ఐదేళ్ల జైలు శిక్ష ఉంటుందని వివరించారు. మహబూబాబాద్, తొర్రూరు డివిజన్‌లకు చెందిన ప్రముఖ అడ్వకేట్లు వెంకటేశ్వరస్వామి, ఆరెల్లి శ్రీనివాస్, అనుమాల్ల ప్రేమ్‌చందర్, ఏకాంతం, రహీం పటేల్, వెంకటరత్నం, ప్రభాకర్‌రెడ్డి, బండపల్లి వెంకట్, గంధసిరి ఉప్పలయ్య, వల్లభ్‌ఐలోని, గౌస్, ముకుందరావు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

అనిల్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న మిత్రులు

నర్సింహులపేట, మార్చి 1: అనారోగ్యంతో స్నేహితుడు మరణించగా 1997–98 లో పదో తరగతి కలిసి చదువుకున్న మిత్రులు విరాళంగా సేకరించిన నగదును శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. మండల కేంద్రానికి చెందిన దాసరోజు అనిల్(43) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. పేద కుటుంబg కావడంతో తల్లిదండ్రులకు స్నేహితులు రూ.1,40,148 అందించారు. స్నేహితుడి కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని తెలిపారు.

పశువుల చోరీ కేసులో ఇద్దరి రిమాండ్

డోర్నకల్, మార్చి 1: పశువుల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ భూక్యా రాజేశ్ తెలిపారు. మండలంలోని బూర్గుపాడుకు చెందిన షేక్‌సైదులు పశువులను ఫిబ్రవరి 21న రాత్రి దుబ్బతండా మహేశ్, బూర్గుపాడు వీరబాబు చోరీ చేశారు. వీరిద్దరినీ అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు

ఎన్యుమరేటర్లకు రెమ్యునరేషన్ చెల్లించాలి

నెల్లికుదురు, మార్చి 1: సమగ్ర ఇంటింటి సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ ఎన్యుమరేటర్లకు తక్షణమే రెమ్యునరేషన్ చెల్లించాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సర్వే చేసి మూడు నెలలు గడుస్తున్నా ఎన్యుమరేటర్లకు రెమ్యునరేషన్ చెల్లించలేదన్నారు. ఎన్యుమరేటర్ల బ్యాంకు ఖాతా వివరాలు తీసుకొని డబ్బులు జమ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో మాత్రమే జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. 2024, నవంబర్ 9, 10, 15, 17, 24 తేదీల్లో సాధారణ సెలవులు ఉన్నప్పటికీ ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు జారీచేసి వారికి 5రోజులు సీసీఎల్ మంజూరుకు సహకరించాలని కోరారు. డీటీఎఫ్ మండల కార్యదర్శి సుధాకర్, సభ్యులు సంజీవరావు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న డీటీఎఫ్ నాయకులు

హైర్‌బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : హైర్‌బస్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు నాగన్న డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ శివప్రసాద్‌కు వినత్రిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా తక్కువ వేతనాలు ఇస్తూ పని చేయించుకుంటున్నారని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రావణ్, రవీందర్, వెంకటేష్, సతీష్, రాకేశ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో జీపీ కార్మికుడి మృతి

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : విద్యుత్ షాక్‌తో ఓ జీపీ కార్మికుడు మృతిచెందిన ఘటన మండల శివారులో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేవులాతండాకు చెందిన బాదావత్ మంజీనాయక్(58) గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి కూలర్ నడవటం లేదని రిపేర్ చేస్తుండగా కరెంట్ వైర్ తాకి షాక్ కొట్టి అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : ఫీజు చెల్లించలేదని ఇంటర్ విద్యార్థులకు పరీక్ష హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దని డెమోక్రటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు సాయికుమార్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం ఫీజు కడితేనే హాల్‌టికెట్ ఇస్తామని, లేకపోతే పరీక్షలు పాస్ కాలేరని విద్యార్థులను భయపెడుతున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సూర్యప్రకాశ్, తరుణ్, సందీప్, చరణ్, రంజిత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం, ఆర్థికసాయం

దంతాలపల్లి, మార్చి 1: మండలంలోని గున్నెపల్లిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై కట్టుబట్టలతో మిగిలిన భాషపాక వెంకటమ్మకు పలువురు సాయం చేస్తూనే ఉన్నారు. శనివారం మాజీ సర్పంచ్ గండి వెంకటనారాయణ 50కేజీల బియ్యం, రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు. ఆర్ఎంపీ సురేష్ కూడా రూ.2వేలు అందించారు.

టాలెంట్ టెస్టును వినియోగం చేసుకోవాలి

కురవి, మార్చి 1: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను పదో తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏటా పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నందున విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు ఈ పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి వాసు, ఉమేశ్, గణేశ్, ఉపేందర్, నాగేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దు

మహబూబాబాద్ రూరల్, మార్చి 1: విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దని ఉమెన్ పీఎస్ షీ టీం ఎస్సై ఆనందం సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గంజాయితోపాటు ఇతర మాదక ద్రవ్యాల ఉత్పత్తి, విక్రయం రవాణా, ఎగుమతి, ప